క్లుప్తంగా

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి



నిధులు మంజూరు చేయాలని కేటీఆర్‌ను కోరుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్: రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను హైదరాబాద్‌లో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కలిశారు. ఈ సందర్భంగా నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా



చిన్నకాపర్తిలో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శనివారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గ్రామంలో ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాపురం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఆవుల రమేష్, బీఆర్ఎస్ నాయకుడు ఆవుల సుందర్, సీపీఐ కార్యదర్శి కోనేటి రాములు, వార్డు సభ్యులు మామిడి నగేష్, రూపని భిక్షం, వలిగొండ సత్యనారాయణ, నందిపాటి మహేష్, చుక్క గణేష్, మెట్టు అశోక్ పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో దర్వేశిపురంలో పూజలు

కనగల్: పాఠశాలలు సోమవారం నుంచి పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో శనివారం కనగల్ మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకుడు యనాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా కొనసాగాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రావు, రాష్ట్ర నాయకుడు పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, ముక్కమల నర్సింహ, గొట్టిపర్తి చంద్రశేఖర్, గిరిధర్‌గౌడ్, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

200 రోజులు పని కల్పించాలి



గూడపూర్ గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నారి ఐలయ్య

మునుగోడు: ఉపాధి హామీ కూలీలకు ఏడాదిలో 200 పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన మునుగోడు మండలంలోని గూడపూర్, కొరటికల్, కల్వలపల్లి తదితర గ్రామాలల్లో పర్యటించి ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 భత్యం చెల్లించాలని కోరారు. కూలీ పనులు చేసే చోట టెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మహేష్, జోగు అనురాధ, లావణ్య, సోమగోని సత్యనారాయణ, మామిళ్ల అనిత, దేసిడి యాదమ్మ, మేకల మల్లమ్మ, దేవేంద్ర, ఎట్టయ్య పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ముగ్గురికి గాయాలు

రామగిరి(నల్లగొండ): రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం తిప్పర్తి మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. తిప్పర్తి మండల పరిధిలోని గంగన్నపాలెం గ్రామానికి చెందిన మర్రి రాము, తన భార్య సుమలతతో కలిసి బైక్‌పై సరుకులు కొనేందుకు తిప్పర్తికి బయల్దేరాడు. అదే సమయంలో మాడుగులపల్లి మండలం గారికుండపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై గంగన్నపాలెం వైపు అతివేగంగా వస్తూ తిప్పర్తి శివారులోని రైల్వే బ్రిడ్జి సమీపంలో వీరి బైక్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రాముతో పాటు మరో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వీరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మాడుగులపల్లి: మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనాన్ని మండల ప్రత్యేకాధికారి, డీఈఓ భిక్షపతితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసిందన్నారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు త్వరలో పక్కా భవనాలు నిర్మించేందుకు కృషిచేస్తానన్నారు. ఎమ్మార్సీ భవనంలో ఎంపీడీఓ కార్యాలయ కార్యకలాపాల కోసం తాత్కాలికంగా రెండు గదులను



మాడుగులపల్లిలో ఎమ్మార్సీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల, డీఈఓ భిక్షపతి

కేటాయిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, సర్పంచ్ తూనం శోభారవి, ఉప సర్పంచ్ సైదిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మౌలాలి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, నాయకులు మునుగోటి యాదయ్య, పుట్ట మధు, జక్కలి సైదులు, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ శివశంకర్, ఎంఈఓ బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థికసాయం

కనగల్: మండల కేంద్రానికి చిట్టిమళ్ల పెద్దమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులకు స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దోమలపల్లి యాదగిరి, నక్క తిరుపతయ్య, సిరిషాల కిషన్, చిట్టిమల్ల పెద్దులు తదితరులు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు(గట్టుప్పల): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలించటమే సుపరిపాలన అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యమంతోనే సీఎం కేసీఆర్ కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారని అన్నారు. గట్టుప్పల మండలంలో త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో చండూరు రెవెన్యూ డివిజన్ కాబోతుందన్నారు. మునుగోడు ఉపఎన్నికకు ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ నుండి విముక్తి పొందిందన్నారు. ప్రతిపక్షాలు సీఎం కేసీఆర్‌ను విమర్శించే ముందు ఒక్కసారి 2014కు ముందు పరిస్థితులను గుర్తుచేసుకోవాలన్నారు.

రూ.3కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

తేరట్‌పల్లి, నామాపురం గ్రామాల మధ్య రూ.48 లక్షలతో, ఖమ్మగూడెం నుంచి శేరిగూడెం వరకు రూ.68 లక్షలతో, కొండాపురం నుంచి కొంపెల్లి వరకు రూ.1.68 కోట్లతో చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులకు, శేరిగూడెం నుంచి మద్దివారిగూడెం మధ్యలో రూ.34 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణిరవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఏఈ రమేష్, సర్పంచులు ఇడెం రోజా, వీరమళ్ల శ్రీశైలం, ఎంపీటీసీలు అవ్వారు గీత, చెరుపల్లి భాస్కర్, గొరిగ సత్తయ్య, చండూరు, గట్టుప్పల మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, ఇడెం కైలాసం తదితరులు పాల్గొన్నారు.



గట్టుప్పలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



నల్లగొండ టూటౌన్: సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు



కేతేపల్లి: కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు

నల్లగొండ టూటౌన్: రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే రూ.3016 పింఛన్‌కు అదనంగా మరో రూ.1000 పెంచినందుకు గాను శనివారం నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు దివ్యాంగులు సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల ఐక్య వేదిక నాయకులు కందుల లక్ష్మయ్య, కంచర్ల అంజిరెడ్డి, జి. ఉపేందర్, బుచ్చిరాములు, జానీ, స్వప్న, నక్క సైదులు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: వికలాంగుల ఆసరా పింఛన్‌ను మరో రూ.1000 పెంచుతున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కేతేపల్లిలో వికలాంగులు కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వికలాంగ సంఘం ప్రతినిధులు టంగుటూరి వెంకన్న, పగడాల గంగయ్య, పగిళ్ల కిరణ్, జటంగి లింగయ్య, అయితగోని సైదులు, పోతెపాక ఉపేందర్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

మర్రిగూడ: భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా బోధించడంతో పాటు రాజ్యాంగ గ్రంథాలను అందరికీ పంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 12న ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని డీఎస్పీ మండల ప్రచార కమిటీ ఇన్‌చార్జి లపంగి వినోద్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. దేశం వెనుకబడి ఉండటానికి కారణం రాజ్యాంగ విలువలు, అందులో పొందుపరిచిన అంశాలు ప్రజలకు తెలియచేయకపోవడమే అన్నారు. కార్యక్రమంలో రాజు, ప్రసాద్, వెంకటేష్, సంజీవ, జగన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు: ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహరాజ్ పిలుపు మేరకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ మండల ప్రచార కమిటీ నాయకుడు శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆయన శనివారం చండూరులో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార కమిటీ సభ్యులు రాజేష్, మహేష్, శంకర్, నర్సింహ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

చిట్యాల: రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సినీ నటి, బీజేపీ నాయకురాలు కవితతో పాటు బూర నర్సయ్యగౌడ్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్ అసెంబ్లీ స్థానంలో సైతం బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు, పల్లె వెంకన్న, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు చికిలంమెట్ల అశోక్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీను, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పాపని వనజావాసుదేవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పోట్లపల్లి నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, యిమ్మడి విజయ్, నర్రా మాధవి, నాగచారి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు అందజేస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సినీ నటి కవిత

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి



ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్ఐ రంగారెడ్డి

మర్రిగూడ: బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామిక వికాస కేంద్రం కొల్లాపూర్, చైల్డ్ రైట్స్ అండ్ యు బెంగళూరు క్రైం సహకారంతో బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచుకట్ల సుభాష్ ఆధ్వర్యంలో కళాజాత బృందం చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల కార్మికులు ఎక్కడ ఉన్నా చైల్డ్ లైన్ నంబర్ 1098, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీగురుమూర్తి, గురుపాటి పరమేష్, గద్దం రాంబాబు, ఎల్లేష్, లింగయ్య, బట్టు వెంకన్న, ఇబ్రహీం, రాజునాయక్, రాములు, యాదయ్య, రామలింగాచారి, ఎంపీడీఓ జె. వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండేకి సత్కారం



కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండేని సన్మానిస్తున్న కౌన్సిలర్ మల్లిక దంపతులు

నల్లగొండ టూటౌన్: మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే పట్టణంలోని బీజేపీ కౌన్సిలర్ బొజ్జ మల్లిక ఇంటికి వెళ్లారు. కౌన్సిలర్ దంపతులు కేంద్ర మంత్రిని ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్ నివాసంలోనే మంత్రి అల్పాహారం చేసి కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందజేసిన మంత్రి

నల్లగొండ పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో సుమతి కూచిపూడి నృత్య కళా కేంద్రం ఆధ్వర్యంలో తోగోటి రమేష్‌చారి నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే పాల్గొని చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను చిన్నారులకు నేర్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా కంఠ మహేశ్వర స్వామి బోనాలు

మర్రిగూడ: మండల కేంద్రంలో శ్రీకంఠ మహేశ్వర స్వామి బోనాలను గౌడ కులస్తులు శనివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, వీరమల్ల లోకేష్, పందుల రాములుగౌడ్, నల్ల యాదయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

మునుగోడు: మండలంలోని కిష్టాపురంలో చేపట్టిన ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 51వ రోజూ కొనసాగింది. ఈ దీక్షలో యాదవ సంఘం నాయకులు, ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులుతో పాటు కమిటీ సభ్యులు నందిపాటి వెంకన్న, చింతల నవీన్, వంగూరి మహేష్ కూర్చున్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

నల్లగొండ టూటౌన్: కరాటే నేర్చుకుంటే ఆపద సమయంలో మనల్ని మనం రక్షించుకోవచ్చని ప్రముఖ డాక్టర్ పుల్లారావు అన్నారు. నల్లగొండ పట్టణంలోని అమూల్యా కాలనీ గల ఇండియా పబ్లిక్ స్కూల్‌లో శావోలిన్ షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం శనివారం జరగగా, ఆయన పాల్గొని మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసం, శారీరకంగా ధృడంగా ఉండడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచుతుందని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కరాటే నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం కరాటే నేర్చుకున్న విద్యార్థులకు సమ్మర్ ట్రైనింగ్ సర్టిఫికెట్స్, కలర్ బెల్ట్స్ అందజేశారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ పుల్లారావు

ఘనంగా సుపరిపాలన వేడుకలు



చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ తదితరులను సన్మానించిన అధికారులు

చండూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం చండూరు మున్సిపల్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాతవెంకన్నతో పాటు కౌన్సిలర్ మంగమ్మ, కోఆప్షన్ సభ్యుడు ముజుద్దీన్‌ను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ మొయిజుద్దీన్, మేనేజర్ ప్రభాకర్, అరవింద్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మండలంలోని రాజాపేట తండాలో శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జె. వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. నూతన గ్రామపంచాయతీల్లో పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటిక, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూన్సావత్ సక్కుబాయిబిచ్చానాయక్, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్‌రావు, మౌనిక, ఎఫ్ఏ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పరిపాలనతోనే మార్పు

మునుగోడు: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలనతోనే గ్రామాల్లో అనేక మార్పులు సంతరించుకున్నాయని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో నూతనంగా ఏర్పాటైన జక్కలవారిగూడెం, గుండ్లోరిగూడెం గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా గ్రామపంచాయతీలకు వచ్చిన నిధులు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. విజయ్‌ప్రసాద్, సర్పంచులు జక్కలి శ్రీను, యాదయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దుకాణాదారులకు జరిమానా

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న హోల్‌సేల్, కొబ్బరికాయల విక్రయ దుకాణాల్లో శనివారం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పాతబస్తీ నెహ్రూగంజ్‌లో మూడు హోల్‌సేల్ కిరాణా దుకాణాలు, ఒక కొబ్బరిబోండాల విక్రయ దుకాణానికి రూ.60 వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సురిగి శంకర్, గద్దం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్‌అదాలత్‌లో 112 కేసులు పరిష్కారం

మునుగోడు: నల్లగొండ జిల్లా కోర్టులో వారం రోజులుగా నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో మునుగోడు మండలానికి చెందిన 112 కేసులు పరిష్కారమైనట్లు మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందులో ఐపీసీ సెక్షన్లపై నమోదైన కేసులు 14, డ్రంకెన్ డ్రైవ్ కేసులు 65, పెట్టీ కేసులు 33 ఉన్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడిగల శ్రీను ఇటీవల మృతిచెందాడు. శనివారం టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ గ్రామానికి చేరుకుని మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం రాత్రి మృతిచెందిన బెలిజ మమత మృతదేహానికి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఎలికట్టె, ఉరుమడ్ల గ్రామశాఖల అధ్యక్షులు నాగార్జున యాదగిరి, చెరుకు సైదులు, పాల జనార్దన్, రామారావు, కొండ వెంకన్న, కొండ శ్రీను, కొండ రాములు ఉన్నారు.

కనకయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన కాశీమల్ల దేవేందర్ శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు గ్రామానికి చేరుకుని దేవేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేవేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఎంపీటీసీ సభ్యుడు సిలివేరు విష్ణు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మాద్గుల శిరీష, సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్మికులకు అల్పాహారం అందజేత


నకిరేకల్: లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియల్ అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి వర్ధంతి సందర్భంగా శనివారం నకిరేకల్ పట్టణంలోని ప్రసాద్ ఉడిపి హోటల్‌లో 40 మంది మున్సిపల్ కార్మికులకు అల్పాహారం అందజేసినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంటిపాక సోమేష్, కందాళ వెంకటరెడ్డి, యానాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా బోధించాలి

నల్లగొండ టౌన్: భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా బోధించడంతో పాటు రాజ్యాంగాన్ని అందరికీ పంచాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు మహరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా బోధించాలని, రాజ్యాంగ గ్రంథాలను అందరికీ పంచాలని డిమాండ్ చేస్తూ గత 40 రోజులుగా సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు జిల్లా నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నెలాఖరు వరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు, మండలాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనుమహరాజ్, వెంకన్న, ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, గిరి, జగన్, కార్యదర్శులు రవి, వినోద్, కందుల యాదగిరి, పరమేష్, కొండల్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

'పీపుల్స్ మార్చ్'ను విజయవంతం చేయాలి

కేతేపల్లి: మండలంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టనున్న పీపుల్స్ మార్చ్(పాదయాత్ర)ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పిలుపునిచ్చారు. కేతేపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేతేపల్లి మండలంలోని త్వరలో రెండ్రోజుల పాటు పాదయాత్ర కొనసాగనుందని, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వేదాసు శ్రీధర్, టీపీపీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎండీ యూసుఫ్ జానీ, జలంధర్‌రెడ్డి, పుల్లయ్య, వెంకటనర్సయ్య యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

ఈహెచ్ఎస్‌ను అమలు చేస్తూ జీఓ విడుదల చేయాలి

నల్లగొండ టౌన్: రిటైర్డ్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్‌ను అమలు చేస్తూ ప్రభుత్వం వెంటనే జీఓ విడుదల చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బి. మోహన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ కమిషన్‌ను వేసి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ నెలలో పుట్టినరోజు జరుపుకుంటున్న 80మంది రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి యాద వాసుదేవ్, జి. సుధాకర్‌రెడ్డి, ఎం. శేషారెడ్డి, ఎన్. రంగయ్య, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బడి తెరిచే వేళ.. సందడిగా దుకాణాలు

సోమవారం నుంచి స్కూళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలను సిద్ధం చేస్తున్నారు. బెంచీలు, తరగతి గదులను శుభ్రం చేస్తున్నారు. స్కూల్ బ్యాగులు, యూనిఫాం, షూ, నోట్ బుక్స్ దుకాణాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా మారాయి.

- సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్, నల్లగొండ





స్కూల్ బ్యాగులు, షూ కొనుగోలు చేస్తున్న చిన్నారులు



నల్లగొండలోని ఓ పాఠశాలలో బెంచీలను శుభ్రం చేస్తున్న సిబ్బంది